

# ముద్దాయి

## వి.ఎస్. అవధాని

జీవితమే ఓ పెద్ద పరీక్ష. ఇక కళాశాలల్లో పరీక్షలసంగతి అంత పట్టించుకోవలసిన అవసరమేమిటి అనుకున్నాడు రామారావు. సెప్టెంబరులో కూడా ఇంటర్ తప్పినందుకు దిగులు లేదని కాదు. కావలసినంత దిగులు ఉన్నది. కానీ, కేవలం దిగులువల్ల ప్రయోజనం ఏమిటి? పరీక్షలయి ఉత్తీర్ణులు కావాలంటే చదవాలి; బాగా చదవాలి. చదివింది బుర్రకు ఎక్కాలి. బుర్రకు ఎక్కినది పరీక్షలలో అవసరం వచ్చినప్పుడు గుర్తుకు రావాలి. కానీ, రామారావుకు ఈ సౌకర్యాలేమీ లేవు. మొదటిసంగతి, నాకు లెక్కలు రావు మొర్రో అంటే గుమాస్తా సుబ్బయ్యగారు బాలుకు తట్టి లెక్కలగ్రూపే తీసుకోమన్నాడు. ఎంత యత్నించినా ఆ లెక్కలు రావు రామారావుకు. రెండో సంగతి. ఇంటిపనులలో రామారావు కొన్ని చెయ్యాలి. సుబ్బయ్యగారు ఇంటిసంగతి పట్టించుకోడు. బజారుకెళ్ళి, ఇంట్లోకి కావలసినవి తీసుకురావడం, ఇంట్లో వాళ్ళల్లో ఎవరికి జబ్బుచేసినా ఆసుపత్రికి తీసుకువెళ్ళి మందు ఇప్పించటం వంటివన్నీ రామారావు చేయవలసిన పనులలో కొన్ని మాత్రమే.

ఏమైతేనేం మొత్తంమీద ఈ సారి కూడా రామారావు ఇంటర్ పరీక్షలో నెగ్గక పోవడం ఇంట్లో అందరికీ కష్టంగానే ఉన్నది. కాఫీ కావాలా నాయనా అని అడగలేదు అమ్మ. 'రిజల్టు' వచ్చినయి టగా అన్నది రెండో చెల్లెలు. బుల్లన్నయ్య ఈ సారికూడా 'ఫేల్' అన్నది కడసారి చెల్లెలు. నాలుగోవాడూ అయిదోవాడూ నవ్వారు. ఇదంతా మామూలు సంగతే. కానీ, రామారావుకు ఇదంతా ఎందుకో ఇవాళ్ళ ప్రత్యేకంగా బాధ కలిగించింది. ఒక్కొక్క మనిషి జీవితంలో ఇటువంటివి చాలా జరుగుతూంటయ్. రోజూ మామూలుగా జరిగేసంగతే. ఒకరోజు ఎందుకనో వింతగా కనిపిస్తుంది. లేదా కొత్తగా బాధ కలిగిస్తుంది. వాటివల్ల ఆ మనిషి జీవితమే పూర్తిగా మారుతుంది. రామారావు జీవితంలోకూడా ఇప్పుడు సరిగ్గా అదే జరిగింది. నిరాదరణ, అవహేళన భరించలేక రామారావు ఇంట్లో నుంచి బయలుదేరాడు. సెప్టెంబరులోనైనా నెగ్గాంకదా అని సంతోషిస్తున్న స్నేహితులు అనేకమంది కనిపించారు. అన్నయ్యలిద్దరూ ఊళ్ళోనే ఉన్నారు. వేరే ఉంటున్నారు. ఇద్దరూ పెద్ద పెద్ద ఉద్యోగాలలోనే ఉన్నారు. కానీ, ఈ ఇంటిసంగతి పట్టించుకోరు. నాన్నతో తగాదా పడి వేరువెళ్ళారు. అయితే అంత మాత్రాన అసలు ఇక్కడికి రానే రారని కాదు. పండగలకూ పబ్బాలకూ వస్తూంటారు. తన చదువు సంగతి వాళ్ళకు పట్టదు. వాళ్ళ ఇంటికి వెళితే కొంత సానుభూతి దొరుకుతుంది. అందులోనూ పెద్ద వదిన చాలా మంచిది. ఓర్పుగలది. [illegible] ఎక్కువగా ఓదార్చుతుంది.

అయినా పరీక్ష తప్పి వదిన దగ్గరికి వెళ్ళడం ఏమిటి? ఎందుకు వెళ్ళాలి? ఆమె తనకు ఏ విధంగా సహాయపడగలదూ? పైగా చులకన అయిపోతాడు. ఎవరి దగ్గరికీ వెళ్ళకుండా, కనిపించిన వాళ్ళందరితోనూ క్లుప్తంగా "ఆ అవును...కాదు" అంటూ సాయంకాలందాకా గడిపాడు. పొద్దుటినుంచీ అన్నం తినలేదు. ఆకలవుతోంది. కాఫీతాగ దామన్నా చిల్లికానీ అయినా లేదు. చిల్లి నయా పైసలు ఇంకా రాలేదుగదా!

సాయంకాలమైంది. ఆకలి ఎక్కువవుతోంది. బాగా అలసిపోయినాడు. అయినా ఇంటికి వెళ్ళాలనిపించలేదు రామారావుకు. దారిద్ర్యం...దారిద్ర్యంలో వాత్సల్యాలూ ప్రేమలూ, అనురాగాలకు చోటులేదు. నెలకు వందరూపాయలు వస్తయ్ గుమాస్తా సుబ్బయ్యగారికి. ఆ వంద రూపాయలూ ఏ మూలకూ? మొదటి తేదీ తెచ్చిన బియ్యం ఇరవై రోజులకే అయిపోతయ్ ఒక్కొక్కసారి. కూరగాయలకు డబ్బులు వుండవు ఒక్కొక్కసారి. పాలవాడి బాకీ తీరదు ఒక్కొక్కసారి. ఇంట్లో సత్యాగ్రహాలు జరుగుతయ్. రెండు మూడు రోజులలో ఎక్కడినుంచో అప్పు తెస్తారు. దానితో కొంత సర్దు మణుగుతుంది. ఇటువంటి పరిస్థితులలో తన చదువు నాన్నకు బరువుగా వుండడం తనకు అర్థం కాని సంగతి కాదు. పెద్ద వాళ్ళిద్దరికీ సంసారాలు ఉన్నయ్. వాళ్ళకూ పిల్లలు ఉన్నారు. మరి వాళ్ళ గొడవ వాళ్ళది. నాన్నకూ అన్నయ్యలకూ తగాదా వచ్చింది. నెలనెలా ఇంకా ఎక్కువ డబ్బు ఇవ్వాలని నాన్న అంటాడు.

వాళ్ళు ఇద్దరు...ఇద్దరేరు. అమ్మకూ వదినెలకు తగాదా. అతిగాదా అనేక రకాలు ఏమైతే నేం వాళ్ళిద్దరూ వేరే ఉంటున్నారు వాళ్ళ కష్ట సుఖాలకు వాళ్ళే బాధ్యులు. ఒకరికి వాళ్లు బరువు కారు. తనే నాన్నకు బరువు. పాపం నాన్న ఎంత యాతన పడుతున్నాడూ? ఏదో కొంచెం పొలం ఉండబట్టి అట్లాట్లా లాక్కొ వస్తున్నాడు. ఛీ! ఛీ! ఏమి బతుకు? ఎట్లయినా నాన్నకు సహాయపడాలి. ఏదీ...ఈ ఇంటర్ నెగ్గితే...ఏం నెగ్గడం? ఎన్ని సార్లు కూర్చున్నా ఆ గ్రూప్ లో నెగ్గడం లేదు. ఆలోచిస్తూ వల్లకట్ట చెరువుమీద అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు రామారావు. పచార్లుచేస్తే ఆకలి తగ్గదు. ఆకలి అవుతుంటే ఏదన్నా తినాలి. ఏదన్నా. తినాలంటే ఇంటికి వెళ్లాలి. ఇంటికి ఎట్లా వెళ్ళగలడూ? నాన్నకు ఎట్లా మొఖం చూపించగలడూ? ఇంటర్ లో తప్పిన సంగతి తెలిసి ఆయన ఎంత బాధపడుతున్నాడో? ఆయనకు ఎంత కోపం వచ్చిందో?

"అబ్బాయిగారూ..."

రామారావుకు మాటలు వినిపించడం లేదు. ఏదో ఆలోచన. ఏదో దిగులు. ఎవరిమీదనో కోపం. ఆదేదో ఆవేశం...ఉద్రేకం...మతి లేని స్థితి.

అబ్బాయిగారూ..."

"ఖాజా...ఇట్లా వచ్చావేం."

"ఈడేగా మా ఇల్లు."

"ఇక్కడా మీ ఇల్లు. ఈడేగా ఏమిటి – ఇక్కడేగా అనలేవూ? అలా మాట్లాడొద్దని ఎన్నిసార్లు చెప్పానూ?"

"దాందేముందిలెండి. అట్టాగే అంటా. ఇక్కడే మా ఇల్లు. ఇక్కడ తిరుగుతున్నారే? ఇంట్లో అందరూ మీకోసం వెతుకుతుండారు."

తనకోసం అందరూ వెదుకుతున్నారు. ఎందుకూ? తనను ఎగతాళి చెయ్యడానికా? అబ్బే తన చావు తనను చావనివ్వరు.

"మా ఇంటికి పోదాం రండి."

"పద" అన్నాడు రామారావు ఆలోచించకుండా.

ఖాజాబీబీ ముఖం అంతయింది. గబగబా దోవ తీసింది. దిగులుగా రామారావు ఆమె వెంట నడుస్తున్నాడు. పొద్దు కుంకింది. ఒక అరుగుల ఇంటిముందు ఆగింది ఖాజాబీబీ. దానిచేతిలో రెండు పెద్దపెద్దపొట్లాలు ఉన్న సంగతి అంతవరకూ రామారావు గమనించలేదు. ఒకటే గమనించాడు కనుకనా? అటువంటి సమయంలో ఒంటరిగా అసలు ఖాజాబీబీ వెంట దాని ఇంటికి వెళ్లడం ఏమిటి? ఖాజా బీబీ తమయింట్లో పనిచేసే పిల్ల. మరి దాని ఇల్లు తాము అద్దెకు ఉంటున్న ఇంటికంటేకూడా బావుంది. పెద్ద పెంకుటిల్లు. తలుపు తాళంతీసి 'రాండి అబ్బాయిగారూ' అన్నది ఖాజా బీబీ.

రామారావు కొంచెం తటపటాయించాడు. వెళ్లితే ఏమో? వెళ్లకపోతే ఏమో. ఖాజా తనకంటె నాలుగేళ్ళు చిన్నది. చిన్నప్పటినుంచీ దానితో పరిచయం ఉన్నది. ఖాజాబీబి తల్లికూడా రామారావుకు తెలుసు. ఖదీజా కూడా తమ ఇంట్లో చాలా యేళ్ళు పనిచేసింది. అమ్మకు పురుళ్ళు పోసింది. తనను ఎత్తుకొని, అమ్మదగ్గర పాలు లేకపోతే పాలుకూడా ఇచ్చిందట.

"రాండి అబ్బాయిగారూ ఫరవాలేదు. రాండి" అన్నది ఖాజా. రామారావు అడుగులో అడుగు వేసుకొంటూ లోపలికి వెళ్ళాడు. మూడు గదులు ముచ్చటగా ఉన్నయ్. ఇల్లంతా చూపించింది ఖాజాబీబీ. రెండు గదులలో రెండు హరికేన్ లాంతర్లు, ఓ గదిలో పెద్ద పందిరి మంచం.



ఈ ఖాజాబీబీ తమ ఇంట్లో పని చెయ్యడం ఏమిటీ అనుకున్నాడు రామారావు.

ఓపట్టి మందం వాల్చింది హాలులో ఖాజా బీబీ. "కూర్చోండి అబ్బాయిగారూ. మంచి నీళ్ళు తెస్తా" అని రామారావుకేసి చూచింది. రామారావు ఖాజాబీబీ ఎడమ చెయ్యి పట్టుకున్నాడు.

ఖాజాబీబీ చెయ్యివిదిలించుకొని ఇంట్లోకి పారిపోయింది. రామారావుకు భయం వేసింది. ఇదేం పనీ? ఖాజా ఎవరూ? తను ఎవరూ? ఈ సంగతి నాన్నకు తెలిస్తే ఇంకా యేమన్నా ఉన్నదా? ఇవాళ్ళ పొద్దున లేచినప్పుడు ఎవరిముఖం చూచాడో? తప్పకుండా రేపు అమ్మకు చెబుతుంది ఖాజా. అమ్మకు ఖాజా అన్ని సంగతులూ చెబుతుంది......

అంతలో స్టెయిన్‌లెస్ స్టీల్ పళ్ళెంలో పకోడీలూ, తెల్లటి గ్లాసులో మంచినీళ్ళతో గులాబీరంగు వాయల్ జాకెటూ ఎర్రటి లంగా వేసుకుని, ఖాజా వచ్చింది. రామారావు అదే పనిగా ఖాజావంక చూస్తున్నాడు. ఖాజా రామారావువంక చూడడం లేదు. విదియనాటి చంద్రుని కేసి చూస్తోంది. రామారావుకు ఏదో చెప్పాలని అనిపించింది. కానీ, నోట్లోమాట నోట్లోనే ఉన్నది. గొంతులో ఏదో అడ్డం పడ్డట్టు ఉన్నది.

"తినండి అబ్బాయిగారూ. తినండి." అన్నది మెల్లిగా ఖాజా. ఆ మాటలలో ఏదో బాధ? ఏదో ఆనందం?—ఏదో రహస్యం దాగింది—

ఖాజా నవ్వుతోంది. భయం లేనట్టుగా రామారావు పకోడీలు తినడం మొదలు పెట్టాడు.

"పరీక్ష తప్పారని దిగులుపడితే ఎట్లా అబ్బాయిగారూ. దిగులుపడి లేపద్దారు తిండి లేకుండా ఊరెంట తిరుగుతే ఎట్లా? అన్నది లాలనగా.

"మనిషి మనసులోని మర్మమేమిటయా గురుడ మనిషిమనసులోని మర్మమేమిటయా? రేడియో పాడుతోంది. ఆపాటతో ఒతియ్యటిగొంతు కలుపుతోంది.

"ఆపాట ఎక్కడినుంచీ?" అన్నాడు రామారావు.

"ఎక్కడినుంచి అయితే మీ కెందుకూ? మీసంగతి మీరు చూచుకోండి. ఇంకా కాసిని పకోడీలు తీసుకురానా?"

"వద్దు. మరి నీకో?"

"నా కెందుకూ. హాయిగా నేను రెండు పొగ్లు అన్నం తిన్నాను, మళ్ళీ ఇప్పుడు అన్నం వండుకుంటాను."

"మరి నేనే ఏమీ చెయ్యలేనంటావ్."

"చేతనైతే చెయ్యరాదూ? దిగులుపడడం దేనికి? ఇంట్లో అమ్మమీదా నాన్నమీదా అలగడం దేనికి?"

"ఓహో...కోయిలా" మళ్ళీ పాట ఈ సారి రేడియో కాదు. ఎవరో పాడుతున్నారు తియ్యగా.

"ఆపాడేది ఎవరూ?"

"అదీ మీకు అనవసరం అని చెప్పానా? మళ్ళీ అడుగుతారేం?" అంది ఆదిలక్ష్మి. ఆదిలక్ష్మి అంటే ఈవూళ్లో చాలామంది కొంపలను ఆర్పిన శ్రీదేవి కూతురు."

'అట్లాగా.'

'అట్లాగాలేదు. గిట్లాగాలేదు. ఇకతమర్ని ఇంటిదగ్గర దించివస్తా పదండి."

'ఏం... నేను పోలేనా?'

"పోగలిగితే ఎందుకని ఇట్లా పొద్దుటినుంచీ ఊరెంట తిరిగారూ."

"ఊరికినే తిరిగాను. ఏమీతోచక తిరిగానూ. అయినా ఇవంతా నీకెందుకూ?"

"ఎందుకా మీరు చెడిపోకుండావుండేం దుకు సరేనా."

"అంటే నువ్వు నన్ను బాగుచేస్తావా?"

"చేతనైనంత వరకూ బాగుచేస్తాను. అయినా మన పిచ్చి! ఎవరిని ఎవరు బాగు చెయ్యగలరూ? మా నాన్న యుద్ధంలో చస్తే మాకు డబ్బు వచ్చింది. మాకు డబ్బు వచ్చింది గదా అని సంతోషిస్తూంటే కలరాతో మా అమ్మ చచ్చింది. నేను మిగిలాను. నా సంగతి మీకు తెలుసుగా! ఈ ఇల్లు మాది. నా దగ్గర డబ్బు ఉన్నది. మీకు ఆ సంగతి కూడా తెలుసు. మీకు చాలాసార్లు నేను డబ్బు ఇచ్చాను బళ్ళో. జ్ఞాపకం లేదేమో! అమ్మ ఇవ్వమన్నదనీ, అన్నయ్య ఇవ్వమన్నాడనీ చెప్పి ఇచ్చాను. మరి నన్ను నేను బాగు బాగుచేసుకోవాలి..."

"ఖాజా..." అంటూ రామారావు లేచాడు. ఖాజా రెండడుగులు వెనక్కి వేసింది.

"ఖాజా..."

"అంత తొందర పనికిరాదు. ఉద్యోగం సంపాదించండి. నేను మీ..."

'ఖాజా..."

"అందరూ చదువుకునే ఉద్యోగం సంపాదించరు. ఉద్యోగం చేసిన వాళ్ళందరూ డబ్బు సంపాదించలేరు. మా నాన్న ఏం చదువుకున్నాడూ. అయినా మాకు కూడూ గుడ్డలకు తక్కువకాకుండా చేసివెళ్ళలేదా?"

"మరి కూడూ గుడ్డా ఉన్నదానివిమ ఇంట్లో..."

"అది వేరేసంగతి. మీ ఇల్లు వదలిపెట్టవద్దని మా నాన్న మాట. మా అమ్మ కూడా ఆదేమాట చెప్పింది చచ్చేప్పుడు."

"...................."

"అట్లా చూస్తారేం? అట్లా చూడకండి. అట్లా ఆడవాళ్ళ వంక చూడడం తప్పు."

"అయితే ఇక్కడికెందుకు తీసుకొచ్చావ్ నన్ను?"

"ఇంకా ఎటూ పోకుండా—దోవ తప్పకుండా చెద్దామని తీసుకొచ్చాను. పదండి. ఇంటికి పంపించి వస్తాను."

"నేను వెళ్ళగలను."

"సరే అయితే...ఇదిగో ఇది మీ దగ్గర అట్టిపెట్టుకోండి.

అదేమిటీ? పదిరూపాయల కాగితం. ఆశ్చర్యంగా, దిగులుగా భయం భయంగా రామారావు ఇంటికి బయలుదేరాడు ఇదేం మనిషి. ఖాజా ఇకొంపిల్ల. తనకంటే చిన్నది. తనకు తెలియని సంగతులు చాలా తెలుసు దానికి అనుకొంటు ఓ రిక్షాలో ఇంటికి చేరాడు రామారావు. నాన్న కోపాగ్నికి ఆహుతి కావడానికి సిద్ధపడ్తూ.

హాలులో రౌండు టేబుల్ సమావేశం జరుగుతోంది. రామారావు భవితవ్యమే చర్చనీయాంశం. ఇక చదువు సంగతి కట్టిపెట్టి ఉద్యోగ యత్నం చెయ్యాలని అమ్మ ప్రతిపాదన. ఉద్యోగం చెయ్యడమే మంచిదైతే "అల్లూరామ్-సుధారామ్" కంపెనీలో తాను చూపించిన ఉద్యోగంలో చేరడం మంచిదని నాన్న సలహా.

రామారావు రావడం చూచి "రారా రామూ రా ఎక్కడికెళ్ళావ్" అన్నారు నాన్న.

పిడుగు పడుతుందని రామారావు అనుకున్నదానికి వ్యతిరేకంగా జరగబోతుంది. నాన్న కోపంగాలేదు. నాన్నను చూస్తే భయం వెయ్యడం లేదు.

"ఎక్కడికెళ్ళావ్‌రా పొద్దుటినుంచీ" అన్నది అమ్మ.

"అది సరేగానీ, ఇక నువ్వు ఉద్యోగంలో చేరితే బాగుంటుందని అమ్మ అంటోంది" అన్నాడు చిన్నన్నయ్య.

"వదినా వాళ్ళూ ఖులాసాగా ఉన్నారా? పాపను తీసుకురాలేదేం" అన్నాడు రామారావు.

"మ్చా చావా! వాడు వస్తే పెంద్దు.


## అసాధారణ చికిత్స

ఆశలు వదలుకొన్న కుష్ఠు రోగులకు ఆయా వారాల అసాధారణచికిత్స ఆశలు రేకెత్తించును. మొండి చర్మ వ్యాధులకు కూడా చికిత్స చేయబడును.

వెంటనే సలహా తీసికోండి:

**అశోక్ స్కిన్ క్లినిక్**

1/200. టంకసాల వీధి,

(రాముని గుడిదగ్గర) మద్రాసు-1.

శని,ఆదివారాల్లో మాత్రం పనిచేయును.

ఉద్యోగం సంగతి అడుగుతూంటే వదినా వాళ్ళ సంగతి మాట్లాడుతున్నాడు!" అన్నాడు నాన్న.

"మీది మరీ పోద్యమండీ. అయిందానికీ కానిదానికీ వాళ్ళే అట్లా ఆధారం" అన్నది అమ్మ. ఉద్యోగం వస్తున్న కొడుకుపై అపేక్షగా.

"నీ ఉద్దేశం ఏమిట్రా రామూ." అన్నాడు చిన్నన్నయ్య.

"మీ అందరూ ఏమి చెయ్యమంటే అది చేస్తాను."

"అయితే లల్లూరాం కంపెనీలో చేరు. రేపు పొద్దునే తీసుకెళ్తాను. తొమ్మిదింటికల్లా వెళ్దాం. నెలకు వంద ఇస్తాడు" అన్నాడు నాన్న.

ఖాజా మాటలు జ్ఞప్తికొచ్చినయ్ రామారావుకు. నెలకు వందరూపాయలు సంపాదిస్తాడు తను. నాన్నకు ఇస్తాడు. నాన్నకు కొంతలో కొంత హాయిగా వుంటుంది.

'అట్లాగే' అన్నాడు రామారావు.

"అయితే ఇంటరు పూర్తిచెయ్యవా?" అన్నాడు చిన్నన్నయ్య.

"చెయ్యను. నాకు లెక్కలు రావు" అన్నాడు రామారావు.

"చేస్తే చేస్తాడు లేవోయ్ ప్రైవేటుగా ఇంటరు పూర్తిచెయ్యడానికి ఉద్యోగానికి సంబంధం ఏమిటి?" అన్నాడు నాన్న.

"నీమాటే నీకు ఇతరులు చెప్పేది కొంచెమైనా వినవు. ఉద్యోగమూ, చదువూ రెండూ వాడివల్ల అవుతయ్యా." అన్నాడు చిన్నన్నయ్య.

"ఇంతకూ నువ్వేమంటావన్నయ్యా" అన్నాడు రామారావు.

"ఇంత చిన్న వయస్సులో ఉద్యోగం.." అని చెప్పబోయాడు చిన్నన్నయ్య. మధ్యలో అందుకున్నాడు నాన్న. "ఉద్యోగం చెయ్యవలసినవాడు వాడు. వాడు చేస్తానంటే నీకేం బాధ" అన్నాడు.

"నాకేం బాధలేదు. మీ ఇష్టం. వస్తానని వాడు కదిలించలేదని అమ్మ ఖుణుకు పెడితే వచ్చా. ఇంటిదగ్గర పిల్లలు ఏమిగోల చేస్తున్నారో" అన్నాడు చిన్నన్నయ్య.

"నేనూ కొంతదూరం వస్తాను" అన్నాడు రామారావు.


"వస్తావమ్మా" అంటూ చిన్నన్నయ్య బయలుదేరాడు.

"తొందరగా రా నాయనా రాత్రి కొంచెం తిండి తినలేదారా" అన్నది అమ్మ కొత్త ఆపేక్షతో.

రామారావుకు ఆకలిగా లేదు. ఆకలిగా లేదు. ఏదో ఉత్సాహం! ఓహో! ఉద్యోగం చేయబోతున్న ఉత్సాహం!

"మీరు కానివ్వండన్నయ్యా ఇప్పుడే వస్తా" అంటూ రామారావు కూడా బయలుదేరాడు.

కొంచెం దూరం అన్నదమ్ములిద్దరూ



హనుమకొండలోని నందీశ్వరుడు

మౌనంగా నడిచారు.

"కోపం వచ్చిందా అన్నయ్యా" అన్నాడు రామారావు నాయుడు కిళ్ళీకొట్టు దగ్గర ఆగి.

"కోపం ఎందుకూ!" అన్నాడు చిన్నన్నయ్య.

"నాయర్ రెండు పొట్లాలు, అరపౌను చాక్లెట్లూ ఇవ్వు" అన్నాడు రామారావు.

"ఉద్యోగం రాకముందే..." అన్నాడు చిన్నన్నయ్య.

"ఉద్యోగాలు వస్తయ్ పోతయ్ అన్నయ్యా. బతికున్నన్నాళ్ళూ అందరమూ ఒకటిగా బతుకుదాం" అన్నాడు రామారావు.

చిన్నన్నయ్యకు ఆశ్చర్యం వేసింది. ఈనాటి రామారావులో ఏదో కొత్తదనం గోచరమౌతోంది. ఇదివరకటి తమ్ముడు కాడు.

"ఏం అట్లా అంటున్నావేం" అన్నాడు తమ్ముడితో.

"మీ ఇద్దరూ తెలివిగలవాళ్ళు. పెద్దన్నయ్య అసలు ఇటువైపే రాడు వచ్చినా నాతో మాట్లాడడు. మాట్లాడినా ఏదో, చిన్నవాడివి అన్న ధోరణిలో మాట్లాడతాడు. నువ్వు అప్పుడప్పుడు వస్తావు. కాని, వదినను తీసుకురావు. పిల్లలను తీసుకురావు. మీ ఇద్దరూ తెలివిగలవాళ్ళని నాన్న అంటాడు. మీ ఇద్దరినీ నా అయినవాళ్ళ అక." అంతలో నాయర్ కు పొట్లం ఇచ్చాడు. రామారావు పదిరూపాయల కాగితం నాయర్ కు ఇచ్చాడు. అన్నకు కనిపించకుండా ఇవ్వాలని ప్రయత్నించాడు. అయినా అన్నయ్య చూడనే చూశాడు.

"[illegible] నాకా ఆకలి ఉంటుంది.

అవన్నీ వేరవేరే వీలు ఉండవద్దూ. ఒక్క సంగతి చెబుతా. అయిదేండ్లనాడు పెద్దన్నయ్యకు కూడా ఇవాళ్ళ నువ్వు చెప్పిన మాటలే నేనూ చెప్పాను. పెద్దన్నయ్య నాతో వాదించలేదు. ఆ నాటికీ ఈ నాటికీ అంతే మనుషులందరూ ఒకటిగా ఉండాలంటే డబ్బు ఉండాలి. నాసంగతే చూడు ఏడేళ్ళ ఉద్యోగం చేసిన్నాళ్ళూ ఇంట్లో నామాటకు ఎదురులేదు. ఆ తరువాత ఏమైనది?"

"జరిగిందేమో జరిగింది ఇంకా జరుగుతూంటుంది. నాన్న పెద్దవాడైనాడు. ఇంకా ముగ్గురు ఆడపిల్లలకు పెళ్ళి కావాలి. వాళ్ళదరి చదువూ పూర్తి కావాలి."

"అవును... కావాలి అవుతయ్ ఆగవు. ఎట్లాగో అవుతయ్"

"అంతేనంటావా ఇక మనం అందరం కలిసి ఉండడానికి వీలు లేదంటావా?"

"వీలు ఉన్నదో లేదో నాకు తెలియదు. అయినా అంత బాధపడ్తావేం...ఇవన్నీ మామూలు సంగతులే. మన సంసారాలవంటి సంసారాలలో మామూలే ఇవి. సరే నువ్వు ఉండు నేను వెళ్తా"

"ఇదిగో ఈ పొట్లం పిల్లలకు ఇవ్వు, రేపు సాయంకాలం నేను వస్తా. ఇంటిదగ్గర ఉంటావ్ కదూ!"

"అట్లాగే అంటూ" చిన్నన్నయ్య నడక సాగించాడు. రామారావ్ గబగబా ఇంటికి నడిచాడు.

## 2

అదివరకు కాలేజీ ఇంటిముఖ్య తిరిగే రామారావు జీవితానికి ఇప్పుడు మూడు సంబంధాలు. ఉద్యోగం, ఖాజాబీబీ, ఇల్లు. వీటిమధ్య రామారావు జీవితం—రామారావు

# ★ ముక్తాని ★

ఉద్యోగం చేసేది చాలా పెద్దకొట్టు. చాలా ఊళ్ళల్లో దానికి బ్రాంచీలు కూడా ఉన్నాయ్. రోజూ వేలాది రూపాయల వ్యాపారం జరుగుతూంటుంది. అందులో ఇది హెడ్డాఫీసు కావడంవల్ల పాతికమంది గుమాస్తాలు ఉన్నారు. యజమానులు ఇద్దరు అల్లూరామ్, సుఖారామ్. సుఖారామ్ ఎప్పుడూ పర్యటనలో ఉంటాడు. అల్లూరామ్ రోజూ పొద్దున పది గంటలకు వచ్చి మధ్యాహ్నం మూడింటికల్లా ఇంటికి వెళ్తాడు, ఆయన ఇంటికి వెళ్ళేదాకా గుమాస్తాలందరూ చాలా జాగ్రత్తగా పని చేస్తారు. ఆ తరువాత సంగతి...అది అన్ని పెద్ద సంస్థలలో మామూలుగానే ఉంటుంది. ఆ వాతావరణంలో రామారావు చాలా మంచి వాడని అనిపించుకొంటున్నాడు. అందుకనే రెండు సంవత్సరాలలోనే నూటయాభై అయింది జీతం. నాన్నకు నెల నెలా వంద రూపాయలు హాయిగా ఇస్తున్నాడు. యాభై రూపాయలు తను ఖర్చు పెట్టుకుంటున్నాడు. తన ఖర్చు అంటే...పెద్దన్నయ్య పిల్లలకోసం నెలనెలా ఇరవై ఖర్చు పెడతాడు. చిన్నయ్య పిల్లలకోసం పది పదిహేను ఖర్చు పెడతాడు. మిగతావి తన కాఫీ ఖర్చు.

జీతం పెరిగిందని నాన్నకు తెలిసి సంతోషించాడు. మొదటి తేదీ సాయంకాలం

"జీతం పెరిగిందిట్రా" అన్నాడు నాన్న

"అవును నాన్నా"

"మరి ఈ నెల కూడా వంద రూపాయలే ఇచ్చావేం?"

"నా ఖర్చులు"

"నీ ఖర్చులా...యాభై దేనికి?"

"కాఫీ...గుడ్డలూ..."

"అయినా అంత ఖర్చు అనవసరం. వచ్చే నెల నుంచీ నూట పాతికైనా...ధరలు ఎట్లా ఉన్నాయో చూస్తున్నావ్ గా, అమ్మకు ఆపరేషన్ చేయించాలంటున్నారు మరి..."

రామారావు ఏమీ మాట్లాడలేక పోయినాడు. దొడ్లో అంట్లు తోముతున్న ఖాజాబీకి కూడా ఈ మాటలు వినిపించినాయ్ సరిగ్గా ఈ సంగతే తను చెపితే రామారావు వినలేదు'

అదృష్టం కలిసి వచ్చినప్పుడే మనిషి తన తెలివితేటలనూ శక్తిసామర్థ్యాలనూ వినియోగించాలి. అదృష్టం అనేది అనేక రూపాలలో ఉంటుంది. రామారావుకు చాలా సంబంధాలు వస్తున్నాయ్. నాలుగు వేల దాకా కట్నం ఇస్తాం అంటున్నారు. ఏదో ఒక సంబంధం సరే అంటే బాగుంటుందని అమ్మగోల. నాన్న ఆలోచన ఇంకో రకంగా ఉన్నది. పెళ్ళిచేస్తే రామారావు. ఏమిటో...ఏమి చెప్పగలం? ఏ పుట్టలో ఏ పాము ఉన్నదో. దాని పెండ్లిచేస్తే నాలుగు వేలవస్తయ్, ఒక ఆడపిల్లకైనా తానుకూడా పెండ్లి చెయ్యవచ్చు. కానీ రామారావుదే చిక్కు. అసలు ఆ మాటే చెవినపడనివ్వడు. పైగా "చేశారుగా ఇద్దరికి చాలు" ఇక ఊరుకోండి. ఆడపిల్లల సంగతి ముందు చూడండి." అంటాడు.

నోట్లో నాలుక ఉన్నదా లేదా, అనిపించే రామారావు ఇప్పుడు ఇట్లా తయారు కావడం సుబ్బయ్యగారికే కాదు ఖాజాబీబీకి కూడా ఆశ్చర్యంగానే ఉన్నది. సుబ్బయ్యగారికి బాధ. ఖాజాబీబీకి సంతోషము. ఆ అమాయకురాలు ఏమిటేమిటో ఊహించుకొంటోంది. ఆమధ్య హనుమాయమ్మగారికి కోపంవచ్చి ఖాజాబీబీని గడప తొక్కవద్దన్నది. ఖాజా విలువు మాలిపోయింది ఏడ్చింది. కానీ, ఆ మూడురోజులూ అటు వెళ్ళలేదు. ఆ మూడురోజులూ మూడుయుగాలని అనిపించింది ఖాజాకు. రామారావును చూడలేదని కాదు. రామారావే వచ్చాడు. అది కానే కాదు. ఈ విశాల ప్రపంచంలో, ఈ రోజులలో ఖాజాబీబికి గుమాస్తా సుబ్బయ్యగారి ఇల్లు పెద్ద ఆశ్రయం. అక్కడ ఉంటే దానికి ఇక ఏ చీకూ చింతా వుండదు. తనను ఎవరూ కన్నెత్తి చూడరు. లేకపోతే.....అందులోనూ ఆదిలక్ష్మి ఇంటి పక్కన తన ఇల్లు.

"పోనీ ఈ ఇలు అమ్మరాదూ" అన్నాడు రామారావు ఓ సారి.

"నేను చచ్చినా అది మాత్రం జరగదు. ఇది మా అమ్మ మాట." అన్నది ఖాజా.

"మరి అంత భయపడతావెందుకూ?"


"మీ స్నేహితుడు రంగారావును అడగండి"

"నా స్నేహితుడు రంగారావా? ఏ రంగారావూ?"

"సిల్కు లాల్చీలు వేసి, సైకిలు మీద షికార్లు..."

(64-వ పేజీ చూడండి)


చీకటిలో మీ సహవాసి




మీ బేటరీ లైటు
నమ్మకముగా వెలుగుటకు ఎల్లప్పుడూ
ఎస్ట్రెలా బేటరీ నుపయోగించండి
అది చాలాకాలము వరకు ఎక్కువ
ప్రకాశవంతమైన వెలుగునిచ్చును.




ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్
బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు

# ★ జీవనలీల ★

(19 వ పేజీ తరువాయి)

పసివాడికి కొంచెం జ్వరం వచ్చినట్టే ఉంది. గులాబీ రంగులో ఉండేవాడి ఒళ్ళు ఇంకొంచెం ఎర్రపడింది. ఒక్కసారి చూస్తే చాలు చూపు మరల్చుకోలేనంత అందంగా ఉంటాడు. వీడి మూలంగా ఈ యింట్లో ఇంత తుపాను రేగటం ప్రారంభమైందంటే నమ్మ బుద్ధిపుట్టదు. కుంద చుట్టూ గుమిగూడిన ఆడవాళ్ళంతా ఈ దౌర్భాగ్యపు పిల్లవాణ్ణి చూసి అసూయపడుతూనూ ఉంటారు. వాడంటే మళ్ళీ ఆప్యాయత కనపరుస్తూ ఉంటారు. ఆ కుర్రవాడింట్లో ఉంటే తనకి అక్కడ ఉండటానికి ఇష్టంలేదు శశికి. ఎంత కటికి గుండె శశిది!

ఆ రాత్రంతా నిద్రలేకుండా ఉన్న గోపాల్ ఏమాలోచించుకున్నాడో అతడికే తెలియాలి. మర్నాడు ప్రొద్దున్నే కుందని ఆమె కొడుకుని, సేన్‌దీదీ కొడుకుని ఆమె పినమామగారింటికి 'రాజ్ తలా' కి పంపించివేశాడు.

ఈ పనిచేసేసి గోపాల్ చాలావరకు నిశ్చింతుడైనాడు. శశికి కోపకారణమైనవాడు దూరంగా వెళ్ళిపోయాడు. ఇహ శశికి కోపం ఉండదుగా? సేన్‌దీదీకి కొడుకు పుట్టడని కాదు అతడి కోపం, వాణ్ణి ఈ యింటికి తీసుకువచ్చాడని తాను ఇల్లు వదలిపోవటానికి సిద్ధమైనాడు. శశి ఇలా చెయ్యడం అసంగతం. అతడిది అన్యాయపు పట్టుదల. అయినా గోపాల్ తలవంచి శశి ఫిర్యాదుకు ప్రతివిధానం చేశాడు. ఇంక శశి ఇల్లు విడిచిపెట్టి పోతాడా?

ఎవరైనా చెపితే శశికి విషయం పూర్తిగా చెవికెక్కుతుందో లేదో అన్న ఆ శంకతో, గోపాలే స్వయంగా చెప్పాడితడికి.

"కుందని ఇవాళ అత్తవారింటికి పంపేశాను శశీ!" అన్నాడు

"రాజ్ తలా కా?"

"ఊఁ. యామిని కొడుకునికూడా ఆమెకిచ్చి పంపేశాను."

యామిని కొడుకు ప్రసక్తి వచ్చేసరికి శశి ఏమీ మాట్లాడలేదు. గోపాల్ మళ్ళీ "కుంద ఇహ అక్కడే ఉంటుంది. ఇహ ఇక్కడికి రావొద్దు అని ఆమెకి స్పష్టంగా చెప్పేశాను" అన్నాడు.

శశితో కలిసి పన్నాగం పన్ని తాని పని చేశానన్నట్టుగా గోపాల్ గొంతు తగ్గించి "అసలు సంగతేమిటో తెలుసా? ఒక్క దెబ్బతో రెండుపిట్టల్ని కొట్టేశాను. కుందనీ సాగనంపాను. పరాయి వాళ్ళ పిల్లవాణ్ణి పెంచే బాధ్యతనీ తప్పించుకున్నాను. వెళ్ళాక ఇక వాళ్ళ ఇష్టం ఏమైనా చేసుకోనియ్. నాకేం తెలియదు. ఎప్పుడైనా డబ్బు కావాలని మొరపెట్టుకుంటూ ఉత్తరం రాస్తే అయిదో పదో పంపుతాను. అంతే. సంబంధం వదిలిపోయింది"

గోపాల్ ఉద్దేశ్యం అదే అయినట్లయితే, విపిన్ దగ్గర్నుంచి సేన్‌దీదీ కొడుకుని తాను తీసుకురావలసిన అవసరం ఏం వచ్చిందో శశి ఆ సంగతి అడగలేదు—రక్షించాడు. అడిగితే గోపాల్ సమాధానం చెప్పగలిగేవాడు కాదు. శశిని గోపాల్ విడిచిపెట్టలేడు. సేన్‌దీదీ కొడుకునీ వదిలి ఊరుకోలేడు. అంచేత ఎన్నో ఆలోచించి, ఇలాంటి రాజకీయపు ఎత్తు వేశాడు. దాన్ని సమర్థించుకోటానికి దొంగమాటలు ఒకటీరెండు మాట్లాడకపోతే ఎలా సాగుతుంది మరి!

కొడుకుతో వాదించి, ఏదో అఖండమైన యుక్తిని చూపించాలనే ఉద్దేశ్యంతో అతడిదంతా చెప్పలేదు. 'నేను ఓడిపోయాను. ఇహనైనా నువ్వు నీ భీష్మ ప్రతిజ్ఞ విడిచిపెట్టరా తండ్రీ' అన్న సంగతి శశికి వ్యక్తపరచాలని చెప్పాడు.

సేన్‌దీదీ కొడుకుని పంపించివెయ్యటానికి కాకుండా, వాణ్ణి ఇక్కడ ఉంచే ప్రయత్నంలో గోపాల్ ఇంత ఉద్విగ్నుడై ఉన్నట్లయితే—శశి బహుశా తాను ఊరు విడిచిపెట్టి పోదామనే సంకల్పాన్ని వదిలేసేవాడేమో! కానిఇప్పుడు సమయం మించిపోయింది. అతడి మనసు ముందే పోయి దూరదేశంలో నూతనజీవితంలో తేలియాడుతోంది. ఇహ మూటాముల్లె సర్దుకుని తాను వెళ్ళటమే తరువాయి. అది రెండు మూడు రోజుల్లో జరిగిపోతుంది.

(ఇంకా వుంది)

# చుక్కాని

(36 వ పేజీ తరువాయి)

"ఓ...మా కొట్లో రంగారావ? ఏం ఏం చేశాడూ?"

"నన్ను ఏం చెయ్యలేదు. ఆదిలక్ష్మి ఉన్నది కదా? దాని" ముందు నేనెంత? అయినా దానికి చెపితే సరి.

"నీకూ వాళ్ళకూ స్నేహమా?"

"స్నేహంలేదు. విరోధంకూడా లేదు. ఇరుగు పొరుగులంతే. ఎప్పుడన్నా డబ్బుఅవసరమైతే అడిగి తీసుకొని మళ్ళీ ఇస్తూంటారు"

"నీ దగర డబ్బు ఉన్నదని...వాళ్ళకు"

"మా అమ్మగారోజులనుంచీ అట్లాగే జరుగుతూ వస్తోంది మరి"

"అంటే ఈ పేటలో నీకు పరపతి ఉన్నదన్నమాట."

"అంటే"

"అంటే గింటే...అది సరే. ఉద్యోగం సంపాదించాను మరి."

"సంపాదించారు డబ్బేదీ..."

"నువ్వుఇచ్చినదా"

"నాది నాకు ఇస్తారా?"

'ఇవ్వమంటే ఇస్తాను."

"లేకపోతే ఇవ్వరు. మరి అన్నలకూ, నాన్నకూ ఇస్తున్నారుగా."

'నాన్న అడుగుతాడు. అన్నయ్యలు అడుగరు. అయినా పిల్లలకే ఇస్తున్నాను."

"ఎవరికి ఇస్తే నాకేం? నా కేమీ ఇవ్వలేదుగా?"

"ఇవ్వమంటావా?"

"మళ్ళీ అదేమాట. అచ్చే ఏం బాగాలేదు. అది అటా ఉంచండి. నెల నెలా పదిరూపాయలు మీ పేర బ్యాంకులో ఎందుకని వెయ్యలేదూ?"

"డబ్బు ఏదీ?"

"ఏది నన్ను అడుగుతారేం?? ఉద్యోగం సంపాదించాను అంటున్నారు. అని నా వంక అలాగ...నాకు కూడా బాధగా ఉన్నది. ఇంకా ఎన్నాళ్ళని అనిపిస్తోంది... కానీ...ఇది సాధ్యమా...మీవాళ్ళు ఒప్పుకుంటారా..." అని ఖాజాబీబీ ఏడ్చింది. ఆ యేడ్పు రామారావుకు కనువిప్పు అయింది.

ఖాజాబీబీ తనకు కావాలి. ఖాజాబీబీ తెలివిగలది. ఖాజాకు అన్నీ తెలుసు. ఈ పెండ్లికి నాన్న ఒప్పుకోడు. నాన్నయే కాదు. ఎవరూ ఒప్పుకోరు పెండ్లి కాకుండా ఖాజా తనవశం కాదు. తనకు దూరం కాదు. తనతో తగాదాపడినా మళ్ళీ ఖాజాయే తనను పలకరించి లాలిస్తుంది. నిజానికి ఖాజా చెప్పేదాంట్లో తప్పేమిటి? తన దగ్గర చిల్లిగవ్వలేదు. మూడు సంవత్సరాలు ఉద్యోగం చేసినా తనదగ్గర చిల్లిగవ్వలేదు. బోనసుగా వచ్చిన నాలుగువందలూ కూడా నాన్నకే ఇచ్చాడు. మరి ఈ పెండ్లి కారణంగా తగాదావస్తే...ఏమి చెయ్యాలి?? ఎట్లా ఎట్లా? అని రామారావు మథనపడుతున్నాడు.

ఖాజాసంగతి మరచిపోతే కట్నం తీసుకుని పెళ్ళిచేస్తాడు నాన్న. నాన్నకు కొంత తెరిపివస్తుంది. కానీ, తన ఖాజాకు శాశ్వతంగా ద్రోహం జరుగుతుంది. ఖాజా తనపాలిట దేవత, తనను మనిషిని చేసింది ఖాజా. ఖాజాను వదులుకోలేడు రామారావు. తండ్రిమాటను కాదనలేడు రామారావు. ఖాజాతో పెండ్లికి నాన్న ఒప్పుకోడు. పైగా ఈ సంగతి తెలిస్తే ఖాజాకు కూడా నాన్న అపకారం చేసినా చెయ్యవచ్చు. అదివరకటి అయోమయం పోయి కొత్త అయోమయస్థితి వచ్చింది రామారావుకు.

—మిగతా వచ్చేవారం.]

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras 1. Editor S. Sambhu Pra...



# ముక్తాని

## వి.ఎస్. అవధాని

[గతవారం తరువాయి]

### 3

రామారావుకేకాదు ఖాజాబీబీకి కూడా సంకటసితే. రామారావూ ఇతరులకు చెప్పుకునే వీలులేదు. చెప్పుకున్నా వినే వాళ్ళు లేరు ఖాజాబీబీకి. ఆడుతూ పాడుతూ ఇంతవరకూ హాయిగా తిరిగిన ఖాజాబీబీ జీవి తానికి రామారావు ఒక ప్రశ్న అయినాడు. అట్లా అని రామారావు తనను బలవంతం చేశాడనికాదు. చాలా స్నేహంగానే ఉంటున్నా ఇద్దర్లో ఎవరూ దోవతప్పలేదు. కానీ, ఇట్లా ఎన్నిరోజులు,? ఎంతకాలం జరుగుతుంది? సుబ్బయ్యగారి ఇంట్లో పన యితే మానివెయ్యవచ్చు. అదేమంత కష్టం కాదు. ఒకవేళ కష్టంఅయితేమాత్రం మాని వేయవలసివస్తే మానివేయక తప్పుతుందా? కులమూ, జాతీ సంగతి తెలియకుండానే పద్దెనిమిది సంవత్సరాలు బతికింది తను.

అంటే తను ముస్లింలపిల్ల అని ఖాజా బీబీకి తెలియదనికాదు. తెలుసు. సుబ్బయ్య గారు హిందువులని తెలుసు. బ్రాహ్మణులని కూడా తెలుసు. కానీ, ఇవి తన జీవితసుఖా నికి అవాంతరాలు కాబోతున్నవని ఇంత వరకూ ఖాజాకు తెలియలేదు. పోనీ వాళ్ళ యినా తనను వేరుగా చూచారా? లేదు. వాళ్ళపిల్లల్లో ఒక పిల్లమాదిరిగా చూచారు. పనిచేసేపిల్ల అని ఎవరి కన్నా చెపితేతప్ప తెలియదు. పైగా సుబ్బయ్యగారి పిల్లలకూ తనకూ పోలిక ఉన్నదని కూడా అంటారు. ఇంత కాలమూ మతంసంగతీ కులంసంగతీ, జాతిసంగతీ వాళ్ళూ పట్టించుకోలేదు. పట్టించుకోవలసిన సమయంగానీ, సందర్భం గానీ రాలేదు. తన చేతినీళ్ళు తాగుతారు హనుమాయమ్మగారు తను కాఫీపెట్టి ఇస్తే తాగుతారు సుబ్బయ్యగారు. ఇంత సన్ని హితురాలయింది ఆ ఇంటికి తను ఒకసారి తనకు జబ్బుచేసింది. హనుమాయమ్మగారు స్వయంగా ఉపచారం చేసింది తనకు ఇప్పుడైనా రామారావుతో తను ఇంకొకరకంగా ఉండగలిగితే చిక్కులేదు. అయితే...అట్లా తను ఉండగలగాలంటే ఇంకొక ముస్లిమ్‌ను చేసుకోవాలి. దానికేం? చాలామంది ఎదురు చూస్తున్నారు ఆశగా. అయితే తనను పెండ్లి చేసుకునే ముస్లిమ్ సుబ్బయ్యగారి ఇంటికి తనను వెళ్ళనిస్తాడా? ఎందుకువెళ్ళ నిస్తాడూ వెళ్ళనివ్వకు. అది తన కులాచారా నికి విరుద్ధం. తనకు తెలుసు సుబ్బయ్యగారి పెద్ద అమ్మాయి తనకు అక్షరాలు నేర్పింది. చదువు నేర్పింది. ఇటువంటి సంబంధం సాధ్యంకాదు. సాధ్యంకావాలంటే చాలా సాహసం కావాలి. అంతసాహసం తనకు ఉన్నదా? ఏమో? రామారావుకు ఉన్నదా? ఏమో? ఎవరు చెప్పగలరూ? రామారావు చాలా మారిపోయినాడు. ఏవేవో సాకులు చెప్పి సుతారంగా వచ్చిన సంబంధాలన్నిం టినీ వెనక్కి పంపిస్తున్నాడు. ఇదంతా ఎం దుకు వచ్చిన బాధ? దీనికి ఎవరు కారణం?? రామారావని మొదట్లో అనుకున్నది ఖాజా. ఆ తరువాత కొన్నాళ్ళు తనే కారణం అనుకున్నది. కొన్నాళ్ళ తరువాత కాదు రామారావే కారణం. రామారావు అందంగా ఉన్నాడు. రామారావు అమాయకుడు. రామారావు తనను ఆకర్షించాడు అని అను కొన్నది కొంతకాలం. కొన్నాళ్ళ తరువాత పాపం రామారావేం చేశాడూ తనేకదా. ఆయనను తన ఇంటికి తీసుకు వచ్చింది? తనే కారణం అని అనుకున్నాది ఖాజా. అంతేగానీ, అది మానవస్వభావం అని తెలియదామెకు! ఇందులో ఇంకొక విశే షం!! 'అదిగో పులి అంటే ఇదిగో పులి అనే ధోరణి మామూలయిన ఈ రోజులలో ఇంతవరకూ సుబ్బయ్యగారి ఇంట్లో ఎవరూ తనునుగానీ, రామారావునుగానీ అనుమానించ లేదు. కొంత తెలిస్తే ఇంకొ కొంత అను మానం కలుగుతుంది. ఏమీ తెలియనివారికి అనుమానం ఉండదు. తమ ఇద్దరిమధ్యా మామూలు సంబంధమేగానీ, పరిచయమే గానీ, అంతకన్న ఎక్కువేమీలేదని ఇంట్లో అందరూ అనుకొంటారు. వాళ్ళూ వీళ్ళూ తనను అనుమానించి చేసిన ప్రచారం సుబ్బయ్యగారి ఇంటికికూడా చేరింది. అయితే, సరిగ్గా ఇటువంటి వదంతులే పా కేం ష్టనాడు ఖలీజాబీబీ, సుబ్బయ్యగారి గురించికూడా బయలుదేరినయ్. అందువల్ల హనుమాయమ్మగారుపట్టించుకోలేదు. రామా రావంటే ఆమెకు చాలా నమ్మకం. వతి అమాయకుడనీ, అట్టువంటివి

# ★ చుక్కాని ★

పొత్తిగా తెలియవనీ ఆమె నమ్మకం. ఈ వదంతులు ప్రారంభమైన తరువాత తాము ఇద్దరు కూడా ఇంట్లో చాలా జాగ్రత్తగా మసులుకొంటున్నారు. అసలు ఆ ఇంట్లో ఉండగా రామారావుకేసి ఒక్కసారయినా ఖాజా చూడదు. ఆఖరుకు హనుమాయమ్మగారు 'ఈ కాఫీ రాముడికి ఇచ్చి రావే అంటే' మధుని తీసుకెళ్ళమనండమ్మా అంటుంది తను.

ఇంతకూ అసలు తనను ఇతరులు దేనికి అనుమానించాలి? అనుమానపడవలసిన సంగతి రామారావుకూ తనకూ మధ్య ఏమి ఉన్నదీ? తవును. నిజమే. రామారావు తనకు కావాలి. అయితే చెయ్యరానిపనేమి తనుకానీ, రామారావుకానీ ఇంతవరకూ చెయ్యలేదే? రామారావును ఎన్నిసార్లో తను నివారించింది. లాలించింది. బుజ్జగించింది. అప్పుడే కాదని వాయిదాలు వేస్తూవచ్చింది. ఏమైనా మొత్తంమీద ఇదేదో ప్రాణాంతకం వ్యవహారంగానేపరిణమించింది?? ఏమిచెయ్యాలి? ఎవరిని అడగాలి అని మథనపడుతూ పందిరి మంచంమీదా ఖాజాబీబీ ఏఅర్థరాత్రో కన్ను మూసింది. అంతలోనే.. కల. కలలో అమ్మ. "ఖాజా...ఓ ఖాజా" పిలుస్తోంది.

తను ఏడుస్తోంది.

"ఏడవకమ్మా...ఏడవకు. భయంలేదు."

"అమ్మా...అమ్మా.

"భయంలేదు. పట్టువదల వదలమాకు. దోవ తప్పకు. కాలుజారకు సుబ్బయ్యగారి ఇంటికి వెళ్ళడం మానెయ్యి."

"ఎట్లా? ఎట్లా మా?"

"ఎట్లా ఏముందీ? ఇక నేను రానమ్మా. అప్పుడప్పుడు వచ్చి చూచి పోతూంటా అని చెప్పు."

"చెపితే."

"చెపితే ఏముందీ...నేచెప్పినట్లు చెయ్యి. అంతే. రామారావు నీవాడే..."

"ఆఁ—ఆఁ"

"అవును. అట్లాగే జరుగుతుంది. తొందర పడమాకు..."

"అమ్మా...అమ్మా" అని అరిచింది ఖాజా. అరిచి కళ్ళు తెరిచింది. కొడిగట్టుదీపం వెలుగులో అమ్మ ఫోటో కనిపించింది.

ఇక ఆతరువాత ఆరాత్రి ఖాజాబీబీకి నిద్ర పట్టకపోవడంలో ఆశ్చర్యం ఏమిటీ? రామారావు తనవాడవుతాడని అమ్మ చెప్పింది. ఎట్లా అవుతాడూ? నమ్మాలి. నమ్మితేసరి.

## 4

'లల్లూరామ్—సుధారామ్' కంపెనీ ఎదుట పోలీసువాన్ ఆగింది. పదిమంది పోలీసులు గబగబా లోపలికి వెళ్ళారు. పదిమంది గుమాస్తాలను వాన్‌లో ఎక్కించుకొని వెళ్ళారు. అంతా హడావుడి. అంతాభయం. మిగతా గుమాస్తాలు ఎవరిచోట్లో వాళ్ళు కూర్చొని 'ఎవరెవర్ని తీసుకు వెళ్ళారని లెక్కవేశారు. పోలీసులకు కావలసిన వాళ్లలో ఒకగుమాస్తా రంగారావు అన్నాని కని అప్పుడే అంటే అయిదునిమిషాలకిందటే ఇంటికి వెళ్ళాడు. వెళ్ళినవాడు ఆరోజల్లా తిరిగిరాలేదు.

రెవెన్యూ గుమస్తా సుబ్బయ్యగారి ఇంటికి ఖబురు వెళ్ళింది. అప్పటికే పోలీసులు సుబ్బయ్యగారిఇల్లు సోదా చేసి వెళ్ళారు. ఎందుకు సోదాచేశారూ? ఇదంతా ఏమిటీ అని ఖాజాబీబీ ఖాదరును అడిగింది. ఖాదరు పోలీసు. ఖాజాబీబీకి దూరంచుట్టం. సంగతంతా చెప్పాడు. "లల్లూరామ్—సుధారామ్" కంపెనీలో డబ్బుపోయింది. నాలుగు వేలదాకా పోయింది. పోలీసులకు ఫిర్యాదు చేశాడు లల్లూరామ్. మతిలేని పోలీసులు పది మంది గుమాస్తాలను పట్టుకెళ్ళారు. ఆ పది మందిలో రామారావొకడని ఖాదర్ చెప్పాడు. ఆమాటలు విని హనుమాయమ్మ గారు వళ్ళు తెలియకుండా పడిపోయింది.

సుబ్బయ్యగారికోసం కలెక్టరాఫీసుకు మనిషిని పంపించారు. సుబ్బయ్యగారికి సంగతంతా చెప్పాడు సబ్ ఇన్‌స్పెక్టరు. సుబ్బయ్యగారు నిశ్చేష్టితుడైనాడు. తన కొడుకోదొంగ అన్నది వెధవలోకం. ఛీ... తనకొడుకు ఇటువంటి పని ఎన్నడూ చెయ్యడు. ఎక్కడో యేదో పొరపాటు జరిగింది. అదే సర్దుకొంటుందని సమాధానపడ్డాడు. పోలీసులు తమ పని పూర్తిచేసుకొని వెళ్ళారు. వాళ్ళకు కావలసిన విషయమేమీ ఆ ఇంట్లో దొరకలేదు. పోలీసులు వెళ్ళినతరువాత కొంచెంసేపటికి హనుమాయమ్మగారికి వొళ్ళు తెలిసింది. "రామా.. రామూ" అంటూ ఏడుస్తోంది. ఆమెను ఎవరూ ఆపలేకపోతున్నారు.

"ఏడవకండి అమ్మగారూ" అన్నది ఖాజా. దగ్గరగా ఉన్న హోటలు కెళ్ళి కాఫీతెచ్చి సుబ్బయ్యగారికీ హనుమాయమ్మ గారికీ ఇచ్చింది ఖాజా.

"ఇంతకూ స్టేషనుకు ఎవరినన్నా పంపించారా బాబూ" అన్నది ఖాజా.

"లేదు. ఎవరు వెళ్తారూ? సరే నువ్వు ఇక్కడే ఉండు. నేను వెళ్ళి చిన్నవాణ్ణి పిలుచుకువస్తా. వాడన్నా వెళ్ళి వస్తాడు."

"నాకు తెలుసు నాన్నా. నేను వెళ్ళి వస్తా బుల్లన్నయ్య దగ్గరికి" అన్నాడు మురళి- సుబ్బయ్యగారి ఆఖరుకొడుకు.

"సరే వెళ్ళిరా నాయనా. పోలీసులతో తగాదా పడకు. అన్నయ్యను ధైర్యంగా ఉండమని చెప్పు "అన్నది ఖాజా.

"ఆ పని వాడు ఎందుకని" హనుమాయమ్మగారూ అనలేదు. సుబ్బయ్యగారూ అనలేదు. రెండోకొడుకు కోసం బయలుదేరాడు సుబ్బయ్యగారు.

ఏడుస్తున్న పిల్లలందరూ ఖాజాను చూచి ఏడ్పు మానారు. కానీ, హనుమాయ్యగారు మాత్రం ఇంకా తమాయించుకోలేక పోయింది.

"పొద్దుట్నించీ రాలేదేమే" అన్నది హనుమాయమ్మగారు.

"రాలేదండీ అమ్మగారూ" అన్నది ఖాజా. "ఏం ఎక్కడికెళ్ళావ్?"

"ఎక్కడికీ వెళ్ళలేదండీ."

"మరి ఎందుకని రాలేదూ"

"రోజూ ఇక్కడికి రావటం పడవద్దాండీ"

"అంటే సంసార మాయె. పిల్లలాయె..." అన్నది హనుమాయమ్మ గారు ఓ చుట్టాన్ని దెప్పిపొడుస్తున్న ధోరణిలో.

"అది కాదండీ. ఇక నేను రోజూ రాను. అప్పుడప్పుడొచ్చి చూచి పోతూంటాను."

"ఏం, ఎందుకదీ? అట్లా ఎందుకనీ? పెళ్ళిచేసుకోబోతున్నావా?"

"అవునండీ అమ్మగారూ"

"అదాసంగతి ఇంకా చెప్పవేం మరి" అన్నది హనుమాయమ్మగారు.

హనుమాయమ్మగారితో అబద్ధం ఆడితే చాలాకష్టం. అయినా అమ్మమాటప్రకారం ఖాజా అబద్ధం చెప్పింది.

"మరి పొద్దుకూకుతోంది. నేను వెళ్తానండీ."

"ఒసే ఇట్లా వదిలిపెట్టి వెళ్తావుటే. ఈ పూట ఇంట్లో ఎట్లాగే."

"మరేం ఫరవాలేదండీ అమ్మాయిగారు సర్దుకుంటారు నేనువెళ్తాను. మీరుధైర్యంగా ఉండాలి. పెద్దవారు మీరే..."

"మహా చెప్పవచ్చావే పిల్లా నీకు మాత్రం భయం వెయ్యలేదా యేం?"

"భయం వేసింది. అయితే ఏడిస్తే ఎట్లా? ఇదేం నిలిచేదా పెట్టేదా? మహా మహా కేసులే ఎగిరిపోతున్నాయ్ అదీకాక మన


★డిస్మెంసాల్
కుసుమ, బహిష్టునొప్పులకు
అద్భుతముగాపనిచేయును
వివరములకు — AGENTS
R.K.BROTHERS
4/27. RAJAHMUNDRY.

# ★ చుక్కాని ★

మేం తప్పు చెయ్యలేదు గదండీ. ఎందుకు భయపడాలి పోలీసోళ్ళు మాయదారోళ్ళే అనుకోండి. అయినా భయపడితే ఇంకా భయపెడ్తారండమ్మా" అంతలో సుబ్బయ్య గారు రెండో కొడుకుతో తిరిగి వచ్చారు.

"నేను వెళుతున్నానండీ బాబుగారూ" అన్నది ఖాజా.

సుబ్బయ్యగారికి ఈమాట కొత్త. ఖాజా ఎప్పుడూ తనతో వెళుతున్నాను అని చెప్పదు. చెప్ప నవసరం లేదు. ఇదేదో కొత్త మర్యాదగా తోచింది అయనకు.

"ఈపూట ఇక్కడే ఉండరాదూ" అన్నాడు, రెండో కొడుకు మోహనరావు.

"వీల్లేదండీ. వెళ్ళాలి" అన్నది ఖాజా. అని గబగబా వాకిట్లోకి వెళ్ళింది. వాకిట్లో కొంతమంది చేరి ఏమిటేమిటో చెప్పుకుంటున్నారు. అవన్నీ వినేఓపిక లేదు ఖాజాకు. గబగబా గొలుకట్టు వెంట కొంతదూరం నడిచింది. ఆ తరువాత గొలుకట్టు దిగి జిల్లాకోర్టు ఆవరణలో పోలీసు క్వార్టర్సుమీదుగా నగరపాలెంలోకి వెళ్ళింది. అక్కడ రిక్షా ఎక్కి ఇంటికిచేరింది. తాళం తీసి వరుగు వరుగున పడకగదిలోకి పోయి పందిరిమంచంమీద పడుకుని ఏడ్చింది. ఖలీజాపోట్లో కనిపించటం లేదు. ఇంట్లో దీపం లేదు. దీపం వెలిగించాలి. నిప్పెట్టెక్కడ పెట్టిందు గుర్తు లేదు. ఆ అలమారా ఈ అలమారా ఆ గూడూ ఈ గూడూ వెదికింది. పక్క ఇంట్లోంచి పకపకలు వినిపిస్తున్నాయ్.

"మనకేం భయం లేదంటావా?" అది లక్ష్మిగొంతు.

"మనకేం భయం? మనం అసలు దొరికితే కదా? మనమీద లల్లూరామ్‌కు చాలా నమ్మకం. రామారావులాంటి అమాయకులు ఉండగా మనకేం భయం?" ఇది మగ గొంతు.

"అంత బిగ్గరగా మాట్లాడకు. మరి నువ్వు ఇప్పుడు ఎక్కడికి వెళ్తావ్?"

"ఎక్కడికీ వెళ్ళను. ఊళ్ళోనే ఉంటా. పగలల్లా ఎవరికీ కనిపించను. రాత్రి ఇక్కడికి వస్తుంటాను."

"మరి పోలీసోళ్ళు ఊరుకుంటారా?"

"ఊరుకోక యేంజేస్తారూ? వాళ్ళకు మాత్రం డబ్బు అక్కర్లేదాయేం?"

"అయితే అదేదో తొందరగా చూడరాదూ?"

"చూస్తాను. దానికీ సమయం రావాలి."

"నువ్వు ఎంత చెప్పినా నాకు భయంగా ఉన్నది."

"అట్లాగే ఉంటుంది మొదట్లో."

"సరే మరి. ఈ డబ్బు అంతా నాదగ్గరే ఉంచమంటావా?"

"ఉంచు. జాగ్రత్త ఇది నాజీవితానికి ముప్పు తెచ్చేసంగతి ఎవరికన్నా చెప్పావా? నీప్రాణాలు తీస్తా జాగ్రత్త"

...............

ఆరాత్రి ఖాజా ఇంట్లో దీపం వెలగనే వెలగలేదు. ఆదిలక్ష్మి ఇలు పెద్ద భవంతి. దానిచుట్టు తోట. ఆతోటను ఆనుకునే ఖాజా ఇలు. తోటలోంచి ఈమాటలు వినిపించినయ్. ఆ మగమనిషి ఎవరో ఖాజాకు తెలిసింది. రామారావు పనిచేసే కోట్లా రంగారావే అయి ఉంటాడు. ఊళ్ళోనే ఉన్నా ఇంతవరకు పట్టుకోలేకపోయినారు పోలీసులు. తప్పించుకొదలచినవాణ్ణి పోలీసులు పట్టుకోలేరు. పారిపోలేనివాడి కోసం అన్వేషించి పట్టుకుంటారు. ఆదిలక్ష్మి తల్లి శ్రీదేవికూడా సామాన్యురాలు కాదు. దాని కారణంగా ఊళ్ళో చాలా హత్యలు కూడా జరిగినయ్. దాని చెప్పుచేతలలో కొంతమంది రౌడీలు ఉన్నారు. ఆదిలక్ష్మి కనుచూపులకోసం ఎదురుచూస్తున్న అధికారులు కూడా ఉన్నారు. అదంతా ఓసాలె గూడు అందులో పడ్డాడు రామారావు. ఎట్లా ఎట్లా? ఎట్లా బయటికి వస్తాడూ? ఎవరు తీసుకు వస్తారూ? రామారావు తరఫున ఎవరు పని చేస్తారూ? సుబ్బయ్యగారు పెద్దవాడు. ప్రభుత్వోద్యోగే అయినా పోలీసుఅధికారులతో అంత పలుకుబడి లేదు. "రామారావు నీవాడేనని" అమ్మ చెప్పింది. వాళ్ళ ఇంటికి వెళ్ళటం మానివెయ్యమని చెప్పింది. హనుమాయమ్మ గారితో తను అబద్ధం కూడా చెప్పింది. అయ్యోరాత! తన పెళ్ళి? పెళ్ళి? ఎవరితో? సోడాబుడ్ల బండి తోసుకొంటూ, లుంగీ పైకి ఎగదోపి, ఎడంచేతో బీడీదమ్ములాగుతూ రోడ్డుమీద వెళుతుంటే తన కేసి చూచే రజాక్‌తోనా తన పెళ్ళి. గుర్రబండీ తోలుకొంటూ, ఓ పూట తిండికి లేకపోయినా గ్లాస్కో లుంగీలు కట్టే రహిమాన్‌తోనా? కోర్టు అమీనా ఉద్యోగం వెలగపెడూ ఎవరూ లేకుండా చూచి తన ఇంట్లో జొరబడి, తను కత్తి తీసేటప్పటికి కాళ్ళమీద పడి ఏడ్చిన ఇస్మాయిల్ తోనా? ఎవరితో తన పెళ్ళి? పెళ్ళి అనేదే జరిగితే రామారావుతోనే జరగాలనుకొంటూ వరండాలో చాపమీదనే నిద్రపోయింది ఖాజా-స్టేషనులో రామారావును ఎంత హింసిస్తున్నారోనని దిగులుతో...

మురళి వెళ్ళేటప్పటికి రామారావు స్టేషన్లో నిలబడి ఉన్నాడు. ఆ ముఖంలో దిగులూ లేదు. భయమూ లేదు. ప్రమాద మేమిటో తెలియనివాళ్ళకు భయమేమిటి?

"ఎవరికోసం" అన్నాడు సెంట్రీ.

"మా అన్నయ్య రామారావు"

"అయితే...ఏం మాట్లాడుతావ్? సబ్ ఇన్‌స్పెక్టరు చూస్తే మాట దక్కదు"

"ఏమీ మాట్లాడను. చూచి వెళ్తా. కాఫీ తెచ్చి ఇస్తా. అంతే" అన్నాడు మురళి.

రామారావు ఆమాటలు విన్నాడు.

"మురళీ" అని అనలేక అనలేక అన్నాడు.

"అన్నయ్యా"

అంతలో సబ్ ఇన్‌స్పెక్టరు రానే వచ్చాడు. కర్కోటకుడని పేరు. "ఏరా చెప్పు ఆరంగారావు ఎక్కడ ఉంటాడూ? చెప్పు. నిన్నేమీ చెయ్యను. నీమీద వాను రాకుండా చూస్తా. మీ పెద్దన్నయ్య


## పూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ సరియైన వర్తమానమునుగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీరు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము. ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిశక్తులు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, ఆకస్మికద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా వివరముగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేమయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Rai Jyotishi (WP-13) Jullundur City.

నాకు తెలుసు. నీసంగతంతా చెప్పాడు ఇందాక కల్బులో."

"నాకు తెలియదండీ రంగారావుతో నాకు స్నేహంలేదు."

"పోనీ, ఈ డబ్బు వాడే తీశాడంటావా?

"నాకు తెలియదండీ?"

"వాడు నిన్న టీపార్టీకి నిన్ను పిలిచాడా?"

"పిలిచాడు."

"నువ్వు వెళ్ళలేదు ఎందుకనీ?"

"వాడితో స్నేహమేలేదు. అదీకాక వాడు మంచివాడుకాదని మా పెద్దన్నయ్య చెప్పాడు."

"అయితే మరి నీదగ్గర ఉండవలసిన డబ్బు వాడు కాజేస్తే నీకు ఎట్లా తెలియదూ? నీకు ఎంత ఇస్తానన్నాడూ?"

రామారావు సమాధానం చెప్పలేదు.

"మాట్లాడవేంరా?" అంటూ రామారావు చెంపమీద గట్టిగా కొట్టాడు.

మురళి కంటివెంట నీళ్లు వచ్చినయ్‌గానీ, రామారావుకు నొప్పే లేదో యేమో అట్లాగే మొద్దల్లే నుంచొని చేత్తో దవడమీద రాచుకున్నాడు.

"నిజం చెపితే తేలికలో బయటపడ్తావ్. లేకపోతే సుబ్బయ్యగారికి చాలా చెడ్డపేరు వస్తుంది. ఆలోచించుకో. నిజం చెప్పేదాకా ఇక్కడే పడివుండాలి తిండీ గిండీ లేకుండా. ఆలోచించుకో" అంటూ ఇన్‌స్పెక్టరు వెళ్ళిపోయినాడు.

"అన్నయ్యా."

"మురళీ."

"అన్నయ్యా"

"మురళీ"

"కాఫీ కావాలా..."

"వద్దు. ఏమీ వద్దు. పెద్దన్నయ్య దగ్గిరికి వెళ్లివస్తావా?"

"పెద్దన్నయ్యకు అంతా తెలుసుంది. వీళ్లందరూ వాడి స్నేహితులు. వాడు చెయ్యగలిగినదంతా చేస్తాడు. మనం వెళ్ళనక్కరలేదు. మరి ఈ రాత్రికి తిండి."

"తిండి అక్కరలేదు. ఏమీవద్దు. నువ్వు వెళ్లు మురళీ. నువ్వు అనుకున్నంత మంచివాళ్లుకారు వీళ్లు. నువ్వు వెళ్ళు. ఇంటికివెళ్లు. తొందరగా వెళ్లు."

"రేపు పొద్దున్నే నేనూ మధూ వస్తాము."

"సరలే వెళ్లు. తొందరగా వెళ్లు."

ప్రపంచమంతా చీకటి. ఇక్కడే ఈ పోలీసుస్టేషన్లో హాయిగా ఉన్నదేమోననిపించింది రామారావుకు. చాపఅయినా లేకుండా కటిక నేలమీద పడుకొన్నాడు. కార్తీకమాసపు చలి ఎముకలను కొరికేస్తోంది. స్టేషన్లో, పోలీసుల బంట్లు నల్లులు తనవంటి వాళ్ళను నిద్రపోనివ్వకుండా నెత్తురు తాగుతున్నయ్. ప్రపంచం అంతా ఏమైపోతే తనకేం? నాన్నా, అమ్మ, అన్నయ్యలూ అందరూ ఏమైపోతే తనకేం? ఇక్కడ ఈ చీకటికొట్లో ఇట్లా పడిఉంటే సరి. విశ్రాంతిగా ఉంటుంది. నాన్నకు సహాయపడలేక పోతున్నామే అన్న దిగులులేదు. అమ్మ కష్టపడుతుందే అన్న బాధలేదు. యజమానిని మెప్పించలేకపోతామేమోనన్న భయం, ఆగుర్దా లేవు. హాయిగా ఉన్నది. సబ్-ఇన్‌స్పెక్టరు తనను కొట్టాడు. తను చిన్నవాడు కాబట్టి కొట్టాడు. తను తిరగపడితే సబ్‌ఇన్‌స్పెక్టరు ఏమవుతాడూ? అదేం మాటా? ఇంకా పోలీసులు లేరా. వాడిదగ్గర లాటీలేదా? చిన్నప్పుడు అమ్మ కొట్టేది. లెఖ్ఖలు రాకపోతే నిన్న మొన్నటిదాకా నాన్న కొట్టేవాడు. ఇప్పుడు ఇన్‌స్పెక్టరు కొట్టాడుఅమ్మ కొట్టినా, నాన్న కొట్టినా ఖాజాతనను ఓదార్చేది. ఇప్పుడు ఖాజాయేదీ? అయ్యో ఖాజా!; ఇంకా ఎక్కడి ఖాజా బీబీ. ఖాజాబీబీ ఇక తనముఖం చూస్తుందా? దొంగతనంచేశాడని తెలిస్తే ఖాజా తనముఖం చూస్తుందా? తెలిసేదేమిటీ? ఈపాటికి ఊళ్ళోఅందరికీ తెలిసేఉంటుంది. నాన్న ఏమని అనుకొనిఉంటాడూ? అమ్మ ఏమని అనుకొనిఉంటుందీ? పెద్దన్నయ్యమాత్రం ఇవన్నీ నమ్మడు. వాడిదంతా ఓవిచిత్రం చిన్నన్నయ్యసంగతి చెప్పలేము నాన్నతో పెద్దన్నయ్య మాట్లాడడు. చిన్నన్నయ్యతో నాన్న సలహాపడ్తాడు. వాడేమిచెపుతాడో? తనదగ్గర డబ్బుఉండడం చూచాడు వాడు. తనను అనుమానించినా అనుమానించవచ్చు వాడు. అందుకనే జాగ్రత్తగా ఉండమని ఖాజాబీబీ చెప్పింది. ఖాజాబీబీని తను పెళ్ళి చేసుకుందామని అనుకున్నాడు. కులాలు వేరు. జాతులు వేరు. మతం వేరు వీటన్నింటి కంటే నాన్నమాటను తను కాదనలేడు. అయినా ఖాజా తనకు కావాలి. కేవలం శరీర సుఖానికేకాదు. అన్నిరకాల సుఖానికి ఖాజా కావాలి తనకు. తెలియకుండానే ఎప్పుడో నిద్రపట్టింది. నిద్రలో ఇంకో లోకం. పోలీసులూ, అమ్మ నాన్నా, యజమాని బుర్రమీసాల లల్లూరామ్, రక్తంపీల్చే నల్లులూలేని ఇంకో లోకం!! ఆలోకంలో తనూ ఖాజా...ఎర్రరంగులంగా రోజారంగు గౌనూ, జడ అల్లని వెంట్రుకలు. తలో మల్లెలు. ఇద్దరూ చెయ్యి చెయ్యి కలిపి జంటగా, హాయిగా మబ్బుల్లో దూర దూరంగా ఎగిరిపోతున్నారు......

## 5

నాలుగురోజు లయినవి. సుబ్బయ్యగారి రెండోకొడుకు మోహనరావు హడావుడిగా ప్లీడర్లందరిదగ్గరికీ వెళ్ళివచ్చాడు. సుబ్బయ్యగారికి ఏవేవో సలహాలు చెపుతున్నాడు. హనుమాయమ్మగారు ఏడ్పుతగ్గించి సాధింపులు ప్రారంభించింది. మురళీ, మధూ రోజూ పొద్దునా, సాయంకాలం స్టేషనుకువెళ్ళి రామారావుకు కాఫీ ఇచ్చి కొంచెంసేపు ఖబుర్లు చెప్పివస్తున్నారు. చిత్రంయేమిటంటే రామారావు అసలు తనకు ఏబాధలేనట్టు హాయిగా నవ్వుతూ మాట్లాడుతున్నాడు. సుబ్బయ్యగారి ఇల్లు ఇంత బీభత్సంగా ఉన్నా పెద్దకొడుకు వాసు ఒక్కసారన్నా ఆ ఇంటికి రాలేదు. రాలేదని ఆ ఇంట్లో ఎవరూ అనుకోలేదు. కానీ, ఖాజా అంతులేదేమనిమాత్రం కవీపం లక్షపార్లయినా అనుకున్నారు. ఖాజాకు క్షణం తీరికలేదు. రామారావు కేసు కారణంగా తన నాయన స్నేహితులందరి ఇళ్ళకూ ఖాజా తిరుగుతోంది. తన నాయనతోపాటు యుద్ధంలోకెళ్ళి తిరిగి వచ్చిన వాళ్ళల్లో చాలామంది ఇప్పుడు పెద్ద పెద్ద ఉద్యోగాలలో ఉన్నారు. ఎట్లాయినా రామారావు నిర్దోషి అని నిరూపించాలి. అందుకు అవసరమైన ఆధారాలను సంపాదించమని ఖాజాకు వాసు సలహా చెప్పాడు. ఆయనను జైలునుంచి తప్పించావంటే ఇక ఆయన నీవాడే అవుతాడే చెల్లెలా అన్నది వాసుభార్య కమల.

"మీ దయఁవమ్మా" అన్నది ఖాజా.

"మాదయ యేమిటే? నీ పినతల్లి కొడుకు అబ్దుల్లా ఈ వూళ్ళో సి. ఐ. డి. వాడి దగ్గిరికివెళ్ళి బతిమాలుకో. వాడు సలహా చెప్తాడు. ఆ ప్రకారం చెయ్యి" అన్నాడు వాసు.

"ఆళ్ళందరూ ఇప్పుడు నాతో పలుకుతారా అండీ" అన్నది ఖాజా. వాసంటే ఖాజాకు భయం.

"కులంవాళ్ళు గదండీ. నేను చెడిపోయినానని అంటున్నారు."

"అట్లాగా. ఎక్కడ ఎప్పుడు చెడిపోయినావో? మరేం భయంలేదులే. ఒక్కమాట చెప్తా. జాగ్రత్తగా విను. నీ మనస్సుకు మంచిదనితోచిన పని చెయ్యి. తాత్కాలిక సుఖం కాదు. శాశ్వతంగా, సుఖంగా ఉండే

(63-వ పేజీ చూడండి)

మీ సౌందర్యపోషణకు-రవి టాయిలెట్స్




రవి గ్లిసరిన్ సోప్
మీ శరీరలావణ్యమును వృద్ధి చేయును
రవి వెజిటబుల్ హేరాయిల్:
మీ కేశములను విరివిగా వృద్ధిచెందించును.
రవి స్నో. మీ ముఖ విలాసమును అభివృద్ధి చేయును.

సోల్ ఏజంట్లు:
ది న్యూ స్టార్ & కో. మద్రాసు-21

(23 వ పేజీ తరువాయి)

చెయ్యి. ఆదిలక్ష్మి ఇంట్లో రంగారావు గాడు. పోలీసులు కాపలావేశారు. ఆ ంట్లోనుంచి ఓ వందరూపాయల నోటు ట్లాయినా సంపాదించావా, రాముడికీ హూ నేనే పెళ్ళి చేస్తా పో...జాగ్రత్త. ట్లా పాధించుకువస్తావో మరి."

"అంత అజాగ్రత్తగా అళ్ళు ఇస్తారా బూ."

"ఇయ్యరు. మరి అందుకే నీకు చెప్పింది. ళ్ళు నీకు కొంత బాకీ ఉన్నారుగా. ప్పుడు అవసరంగా కావాలని అడుగు."

"పోలీసులు కాపలా ఉన్నారన్నా గా. ఆ సంగతి తెలిసిఉండికూడా వాళ్ళు డబ్బులో నోటు ఇస్తారా ?"

"కాపలావేశారని ఆదిలక్ష్మికి తెలియదు. నిచే నిఘా అంటారు మీ భాషలో. ట్లాయినా నువ్వు ఈ పనిని సాధించాలి రి... వెళ్ళు."

తినుంచి సి. ఐ. డి అబ్దుల్లా రికి ళ్ళింది ఖాజా. వాడు 'మొదట్లో ాడు. హాయిగా కులంవాణ్ణి చేసుకోక మి రోగం అన్నాడు. కానీ, ఆశ్చర్యం సుదేవరావు పేరు చెప్పగానే చేతనైన, ాయం చేస్తానన్నాడు. ఆదిలక్ష్మి ట్లోనే రంగారావు ఉన్నాడని పోలీసు తెలుసునన్నాడు. వారి ఎందురని కోలేదంటేని అడిగితే నవ్వాడు. నీకు కం సంగతి తెలియదన్నాడు. ఇంత ్యాయము అని ఖాజా ఆక్రోశించింది. అన్యాయం లోకంలో ఉన్నది కను ఇంతమంది తనవంటివాళ్ళకు ఉద్యో దొరికిన వన్నాడు అబ్దుల్లా. మరి తే నాకు సహాయం చెయ్యవా? అన్నది . అని ఏడ్చింది. అబ్దుల్లాకు ఏడ్పు నంత పని అయింది. ఇది ఫత్తి అమా రాలు. ఆ బాపనాయనను విడిపిస్తే తన వరుగుతుందని ఆశపడుతోంది. సుబ్బయ్య సంగతి తనకు తెలుసు. ఇటువంటి ు అయనముందు సాగవు. అయినా అసలు ారావుమీద కేసునిలుస్తుందని ఎవరు అను టున్నారూ? పోలీసులందరికీ తెలుసు. నా నేరానికి సంబంధించిన వాళ్ళంద ఓరకం భయం కలిగించటం పోలీసుల తి. కొంచెం నిదానిస్తే సంగతంతా ుస్తుంది. దోషులు బయటపడ్తారు. ుసా ఈనేరంలో ముద్దాయిలందరూ ళ్లు. వీళ్ళమీద కేసు బనాయించినా వరకూ నిలుస్తుందో యేమో! 'బాగా లోచించి, "రామారావును రేపు వదలి పేటు చేస్తా. మరి నువ్వు ఒకపని చెయ్యాలి" అన్నాడు అబ్దుల్లా.

"ఏమిటది?"

"రంగారావును ఆదిలక్ష్మి ఇంట్లో చూచినట్టు సాక్ష్యం చెప్పాలి."

"చూచానుగా మరి."

"ఎప్పుడో కాదు. ఈనేరం జరిగిన తరువాత చూచానని చెప్పాలి."

"మరి చూడలేదుగా."

"చూడలేదు. ఆనాడు మాటలు విన్నావ్ గా"

"విన్నాను."

"చాలు. అమాత్రంచాలు. మిగతా సంగతి నేను చూస్తా. నీకోసం, ఆ అమాయకుడు రామారావుకోసం. ఇక ఆ తరువాత నీ అదృష్టం" అన్నాడు అబ్దుల్లా.

ఎవరిని అడిగినా ఒకటేమాటా. ఆదిలక్ష్మి ఇంట్లోంచి వందరూపాయల నోటొకటి సంపాదించమని చెపుతారు. ఆదిలక్ష్మి తనకు రెండువందలు ఇవ్వవలసినమాట నిజమే. ఇప్పుడు అడిగితే ఇస్తుందా? ఇచ్చినా దొంగసొమ్ములో నోటే ఇస్తుందా? రామారావు తనఇంటికి వస్తూం టాడని ఆదిలక్ష్మికి తెలుసా? తెలియదా? యేమో మరి. తను చూడలేదు కనుక తను ఇద్దరినీ అదికూడా చూడలేదని ఎట్లా చెప్ప గలదూ? ఆదిలక్ష్మితో తనకు తగాదా లేదు. అంతఎక్కువ స్నేహంకూడా లేదు. అయినా ప్రయత్నించి చూద్దామని అయిదోరోజు సాయంకాలం ఆదిలక్ష్మికోసం వెళ్ళింది. ఆదిలక్ష్మి ఇంట్లోలేదు. ఎక్కడికో పాట కచ్చేరికి వెళ్ళిందట. ముసల్ది శ్రీదేవి ఉన్నది. ఇంటి పెత్తనం ఇంకా దానిదే. సామెత చెప్పినట్టు, ముసలితనంలో అది చాలా మారి పోయింది. కళ్ళు సరిగ్గా కనిపించవు. ఖాజా వెళ్ళగానే గొంతు గుర్తుపట్టింది. "రావే... ఖాజా రా. ఈమధ్య కనిపించడం లేదేం?"

"వంట్లో బాగుండడంలేదు పిన్నీ."

"డబ్బుకోసం వచ్చావా ఖాజా."

"ఉంటే ఇవ్వు పిన్నీ కొంచెం ఇబ్బం దిగా ఉన్నది."

"అట్లాగే ... కూర్చో" అని తడుముకుంటూ పడకగదిలోకి వెళ్ళింది శ్రీదేవి.

కొంచెం సేపటికి శ్రీదేవి బయటికివచ్చి "ఇదిగోనే రెండువందలు" అని ఖాజాతో అనే సమయానికి ఇద్దరు పోలీసులు గబా గబా ఇంట్లోకొచ్చారు. శ్రీదేవిచేతులోంచి ఖాజా ఇంకా నోట్లు తీసుకోనే తీసుకోనే లేదు. ముసలిదాన్నీ ఆరెండు వంద రూపా యల నోట్లుతోసహా స్టేషనుకు తీసుకు వెళ్ళారు పోలీసులు. ఖాజాకు భయం వెయ్య లేదు. కానీ జాలికలిగింది. ఆఇద్దరు పోలీసు లలో అబ్దుల్లా ఎవరో ఖాజా గుర్తుపట్టలేక పోయింది.

మర్నాడు ఇంకొక ఆశ్చర్యం. రంగా రావూ ఆదిలక్ష్మికూడా స్టేషనులో నిర్బం ధంలో ఉన్నారు. రామారావు స్టేషనులో లేడు. ఇంట్లోలేడు. ఊళ్ళోనేలేడు. ఖాజా బీబీకూడా లేదు. ఊరంతా వెదికినా ఇద్దరూ కనిపించలేదు.

లల్లూరామ్- సుధారామ్ కంపెనీలో పోయిన నాలుగువేల రూపాయలూ దొరికి నయ్; కళ్ళు కనిపించని వృద్ధవేశ్య శ్రీదేవి కారణంగా. శ్రీదేవినీ ఆదిలక్ష్మినీ కొన్ని ప్రశ్నలడిగి ఇంటికి పంపించారు. నేరస్తుడు రంగారావుదొరికాడు కానీ రామారావూ, ఖాజా బీబీ



# ★ జీవనలీల ★

(18 వ పేజీ తరువాయి)

ఏమిటాఅని అడిగాను. నిన్న కూడా మీ రివాళే వెతుకున్నట్లు చెప్ప లేదుగా నాకు?"

గోపాల్ విపరీతమైన అభిమానాన్ని తెచ్చుకుని, "అంతవరకు కూడా ఉండలేకపోయేటయితే చెప్పు. వెళ్ళటం మానుకుంటాను. కుదుట రాసిపెట్టిఉన్న గీతను ఎవరు చెరపగలరులే?" అన్నాడు.

"మంచిది, అలాగే వెళ్ళిరండి. కొద్దిరోజులు పోయాక వెళ్ళినా, నాకేం యిబ్బందిలేదు," అని శశి గోపాల్‌కి నమస్కరించాడు. నిర్మలమైన ఆ ప్రభాతకాంతిలో తండ్రికొడుకుల ఇద్దరి ముఖాలూ చూస్తే, వాళ్ళిద్దరిమధ్య ఎన్నడైనా ఏ విషయంలోనయినా అభిప్రాయభేదా లుండేవనిగాని, ఇద్దరూ ఉత్తరదక్షిణ ధృవాల్లా ఉండేవారనికాని అనిపించదు.

గోపాల్ ఆ వెళ్ళటం వెళ్ళటం మళ్ళీ తిరిగి రానేలేదు. బాధ్యతనెరిగిన సంసారి అతడు. జీవితంలో మొత్తం సంపాయించిన భూమి—పుట్రా, తోటలూ—దొడ్లూ, పెట్టెడు బంగారం-వెండి, ఎంతోమందితో ఏర్పరుచుకున్న పరిచయాలు—బంధుత్వాలు, ఇంకెంతమందితోనో పెట్టుకున్న సామాజిక సంబంధాలు, బాధ్యతలు—తాను ఆర్జించినవన్నీ—చనిపోయేముందు ఇచ్చిపోయినట్లు శశికి ఇచ్చి వెళిపోయాడు. కొన్నాళ్ళుపోయాక కబురు తిరిగి వచ్చింది. గోపాల్ రాజ్‌తలానుంచి సేన్‌దీదీకొడుకుని తీసుకుని మరీ వెళ్ళిపోయాడు. బంగారపు హారం కొనుక్కునేందుకు కుందకి రెండువందల రూపాయలుకూడా ఇచ్చివెళ్ళాడు. బహుశా అతడికి మిగిలిన చివరిబాధ్యత అదేనేమో!

ఇంకేం చేస్తాడు శశి? ఈభారం వదిలించుకోటానికి వీలేనిది. గంభీర విషాదముఖంతో—తాను వెళిపోవటానికై చేసుకుంటున్న ప్రయత్నాలనన్నిటినీ వదిలిపెట్టి ఊరుకున్నాడు. రెండునెలలజీతం జేబులోవేసుకుని, అమూల్య తిరిగి వెళిపోయాడు. గ్రామంలో ఉంటున్నప్పుడు—ఆస్పత్రికి వచ్చిన రోగులనందర్నీ చూడకుండా ఉంటే ఎలాసాగుతుంది శశికి? పని—బాధ్యత అనేవి ఉన్నాయి జీవితంలో. మళ్ళీ అవి రెండూవచ్చి పడటంతో ఊపిరితీసుకునే విశ్రాంతిలేకుండా పోయింది. మానవుడు తనజీవిత నావను లాగా తన యిష్టంవచ్చినమార్గాన పోనివ్వగలడా? అది మానవ నిర్మించుకున్న కాలవలప్రవాహంలా ఏదో అజ్ఞాతశక్తి చూపుతున్న మార్గాన పోవలసిందే. భూమధ్యాకర్షణలా మార్చటానికి వీలులేనిది, అనాదిగా వస్తున్నట్టిది.

కోర్టుపనిమీద శశి బాజత్పూర్ వెడుతూంటాడు. తిరిగి వస్తున్నప్పుడు తలయెత్తిచూస్తే కాలవ ఒడ్డున పిచుగుపక్షులు మోడుబారిపోయిన మర్రిచెట్టు కన్పిస్తూ ఉంటుంది. గాంధాదియా రేవులో గోవర్ధన్ పడవ కట్టేసి ఉంటుంది. నంద లాల్ నార నిలవచేసే షెడ్ ఇప్పుడు ఖాళీగా ఉంటూ—ఇంకా మించు పడిపోయే స్థితిలో ఉండటం చూస్తే—నందలా పాపంతో నిండిన బిందుశరీరం కూడా ఈ పాటికి ఇలాగే శిథిలావస్థలో ఉండివుండవచ్చునని తోస్తూ ఉంటుంది శశికి. ఇప్పుడు ఇదివరకులా గబగబా నడవలేడు. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ ఊళ్లో ప్రవేశిస్తూంటాడు. ఇళ్ళూ—వాకిళ్లూ చెట్లూ—చేమలూ, దొరువులు చెరువులతో నిండిన ఊరిఅందాల మీదకి పోవటంలేదు అతడిదృష్టి. మనుషులెవరు కన్పిస్తారా అని వెతుక్కుంటూ ఉంటుంది—శ్రీనాథ్ దుకాణం ముందు పొగడచెట్టుకింద తిన్నెమీద, కాయసులపేటలో.. ఎవరెవరున్నారా అని! యామినీ కవిరాజుగారి సావడిలో ఆనందం ఇప్పుడు శశికిప్పటికీ విన్పిస్తున్నట్టే ఉంటుంది. ఇదివరకటి వారికి బదులు ఇప్పుడెవరో వచ్చిఉంటున్నారు ఈ ఇంట్లో. జ ఇల్లూ వాకిలీ మాత్రం జిల్లేళ్ళు—పల్లేళ్లు మయమయిందిప్పుడు. పరాన్ ఇంట్లోకి ఇంకా ఎవ్వరూ రాలేదు. దానికి అటువైపే తాటితోపు. ఆ తాటితోపులోకి వెళ్ళటం మాత్రం శశి పూర్తిగా మానేశాడు. అక్కడ మట్టిదిబ్బమీదికి ఎక్కి సూర్యాస్తమయం చూడాలనే సరదా శశికిహ జీవితంలో ఎన్నడూ కలగదు.

(అయిపోయింది)

---

## చుక్కాని

ఏమైనాడో ఎవరికీ తెలియదు-పెత్తందార్లలో ఎవరికీ తెలియదు. "ఏమయ్యా మీఅబ్బాయి ఏమైనాడూ అనిల ల్లూరామ్‌ను ఓనాడు సుబ్బయ్యగారు— అడగలేక— అడగలేక—అడిగాను.

"మీ అబ్బాయా? అంటే రంగారావా?"

"రంగారావెవడయ్యా? మా అబ్బాయి రామారావు."

"ఓహో! సుబ్బయ్యగారా? రామారావు సంగతా అడుగుతున్నారు. నాకేం తెలుసూ పోలీసులు పట్టుకెళ్లారు మీకు తెలుసుగా?

"తెలుసయ్యా. వాళ్ళు వదలిపెట్టారని కూడా, తెలుసయ్యా"

"అదా సంగతి. మళ్ళీ నెలకు వంద రూపాయలు ఆ అబ్బాయి ద్వారా..."

"అదంతా నీకెందుకయ్యా? మాఅబ్బాయి సంగతి నీకు తెలిస్తే చేప్పు లేకపోతే తెలియదను."

"అంత మీ అబ్బాయి అయితే నన్ను అడగడం దేనికీ? పోలీసులు పట్టుకెలితే మీరు ఏం చేశారూ? పాపం—ఆ వాసుదేవరావు అహోరాత్రాలు ఆ పిల్లవాడికోసం కాలికి బలపంకట్టుకు తిరిగాడు. ఆ ఖాజాబీబీ వాసుదేవరావూ రామారావును కాపాడారు. అంతా అయిన తరువాత ఇవాళ్ళ రామారావు మీ అబ్బాయి అయినాడు. పాపం... ఏమైనాడో మరి.

"మరి వాళ్ళ సాక్ష్యం మనకు కావాలి కదండీ" అన్నాడు ఇన్‌స్పెక్టరు. ఇన్‌స్పెక్టరును వెంటపెట్టుకునే వెళ్ళాడు సుబ్బయ్యగారు.

కావలసివస్తే వాయిదాకు వస్తాడు...... అయినా నాకెందుకూ అదంతా. మీరు చూచుకోవలసిన సంగతి అది. అంతేనా" అన్నాడు లల్లూరామ్ నవ్వుతూ.

"ఏడిసినట్టే ఉన్నది" అనుకొని సుబ్బయ్యగారు ఇంటికి బయలుదేరాడు.

బొంబాయిలో 'లల్లూరామ్–సుధా కంపెనీ కొత్త మేనేజరు రామారావు. బీబీ వెంటలేకుండా సినిమా కయినాడట మరి!

"ఇదేం న్యాయమండీ! ఆయన ఇక్కడినుంచి పంపింఛేస్తే ఆముసలాయన ఏమవుతుందను కున్నారూ" అని కమల.

"ఇక్కడినుంచి వెళ్లాడు... వారి నాయనకు డబ్బు పంపించవద్దని నేను లేదుగా" అన్నాడు వాసు.

"ఇక వాడు నా కొడుకూ కాదు. వాడి తండ్రినీ కాదు" అన్నాడు వాసే యమ్మగారితో సుబ్బయ్యగారు. సేమణియార్డరు వస్తుందని తెలుసో ఏమో మరి.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad